ISBN-81-237-0723-1

ప్రథమ ముద్రణ 1994 (శక 1915)

Apne Hi Pairon Par Kulhari *(Telugu)*

రూ. 5.50

డైరెక్టర్, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా, ఎ-5, గ్రీన్ పార్క్,
న్యూఢిల్లీ-110016 ద్వారా ప్రచురించబడినది.



నవశిక్షిత సాహిత్యమాల

మన కాళ్ళ మీదనే గొడ్డలి

బి.కె. సిన్హా
సుభాష్ చంద్ర

అనువాదం
దండమూడి మహీధర్

చిత్రాలు
శైబాల్ చటర్జీ

నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా

లక్షలాది సంవత్సరాలనాటి మాట. ఈభూమి మీద అప్పుడే మనిషి జన్మించాడు. ఆ సమయాన అతను గుబురుగావున్న ఒక చెట్టు నీడలోనే పుట్టాడు. అడవే అతని ఇల్లు. అడవే అతని ప్రపంచం.





ఈ అడవే అతనికి అన్నీ సమకూర్చిపెట్టింది - రొట్టె, బట్ట, ఇల్లు. అతనికి ఒక సామాజిక జీవితాన్ని ప్రదానం చేసింది. అన్ని రకాలైన రక్షణ కూడా కల్పించింది.

అతను అడవిలో తిరిగేవాడు. జంతువులను వేటాడేవాడు. కందమూలాలు భక్షించి పొట్ట నింపుకునేవాడు. అతని పురోగమన గాథ ఈ అడవితోనే ఆరంభమైంది.



ఈ అడవిలోనే మానవతకు అంకురార్పణ జరిగింది. మానవుడు సామాజిక ప్రాణిగా పరిణతి చెందాడు. అతను ఇల్లు కట్టుకున్నాడు. ఆవులను, మేకలను, గొర్రెలను పెంచడం నేర్చుకున్నాడు. అతను వాటి పాలు తాగేవాడు. అవసరం వచ్చినప్పుడు వాటిని చంపి తినేవాడు కూడాను.



మరికొంచెం అభివృద్ధి చెందడంతో నదులవైపుకు ప్రయాణం సాగించాడు. నదీతీరాల పక్కన గ్రామాలు నిర్మించుకున్నాడు. ఆ తరువాత కొన్ని పట్టణాలు కూడా ఏర్పడ్డాయి. ఈ విధంగా గ్రామాలు, పట్టణాలు ఏర్పడుతూ పోయాయి. అవి పెరుగుతూ పోయాయి.



అయితే అడవులతో అతనికి వున్న సంబంధ-భాంధవ్యం అలాగే వుండి పోయింది. ఎందుకంటే జీవించడానికి కావలసిన సమస్త వస్తువులూ అనతకి అక్కడనుంచే లభించాయి. ఇల్లు కట్టుకోవడానికి కలప, వంటచెరుకు, వనమూలికలు, తేనె సంప్రాప్తించాయి. పశువులు మేయడానికి పచ్చిక బయళ్ళు కూడా ఈ అడవులే!



మన ఋషులు - మునలను కూడా అడవుల ప్రశాంత వాతావరణం ఎంతగానో ఆకట్టుకున్నది. అక్కడే చెట్ల నీడన ధ్యానం చేసుకున్నారు. జ్ఞానాన్ని ఆర్జించుకున్నారు. బుద్ధ భగవానుడికి కూడా చెట్టు కిందనే జ్ఞానోదయం అయింది.





ఈ అడవులలోనే మన గుర్రువులు వాళ్ళ శిష్యులకు మహోత్కృష్టమైన విద్యాబుద్ధులు నేర్పారు. రామ లక్ష్మణులు లవకుశులు - ఇలా ఎందరో సమస్త శాస్త్రాలను ఈ అడవులలోనే అధ్యయనం చేశారు.



రామాయణ, మహాభారతం వంటి మహోత్కృష్ట ధార్మిక గ్రంథాలు సైతం ఈ దట్టమైన వనసీమలలోనే రూపు దిద్దుకున్నాయి. అందుకే చెట్లను పూజించడం మనకు ఆనవాయితీ అయింది.

ఈ చెట్లు మనకు ఎనలేని మేలు చేశాయి. ఈ అడవులు కూడాను. చెట్లు వరదలు, అనావృష్టి కారణంగా ముంచుకొచ్చే అనర్థాలనుంచి మనల్ని కాపాడుతున్నాయి. వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నాయి. మన ఊపిరితిత్తులకు స్వచ్ఛమైన గాలి లభ్యం కావడం వల్ల మన ఆయుర్దాయం ఇనుమడిస్తున్నది.

అడవులు మన మంచి కోసం చాలా చాలా చేసి చూపెట్టాయి. మట్టి కోసుకుపోకుండా నివారించి, మనభూమిని సారవంతమైనదిగా మార్చివేశాయి. మనం భుజించే ఆహారంలో అవాంతరం వాటిల్లకుండా ఉండేందుకు మన పొలాలకు అనువైన సమయాలలో నీటిని అందించాయి. పళ్ళూ, కూరగాయలకు కూడా లోటు లేకుండా చేశాయి.





ాదు, అడవులు జంతవులకు, పక్షులకు కూడా రక్షణ కల్పించాయి. డానికి పచ్చిక బయుళ్ళు సృష్టించాయి. మన నంద గోపాలుడు ఎంత యుత్వంతో మురళీగానం చేసేవాడో కొంచెం ఊహించుకోండి! ఆ ుత్వంలోనే గోవులు గడ్డి మేస్తూ ఉండేవి కాబోలు!

మహత్తర భారతదేశంలోని అత్యధిక భాగం అడవులతో నిండి ఉండేది. ా పచ్చదనం పరుచుకొని ఉండేది. వాతావరణం ఎంతో పరిశుభ్రంగానూ, తంగానూ ఉండేది. అందుకే ప్రతి ఒక్కరూ నందనోద్యానంలాంటి ఈ నే మాటిమాటికీ జన్మిస్తూ ఉండాలని కోరుకోవడం జరిగేది.



కాని ఈ దేశ జనాభా లెక్కకు మించి పెరిగి పోయింది. విచ్చలవిడిగా పెరిగిపోతూనే ఉన్నది. పెద్ద పట్నాలేమిటి, చిన్న గ్రామాలేమిటి విచక్షణారహితంగా జనం పెరుగుతూనే పోయారు. జనం వరదలాగా కొట్టుకొచ్చినట్టు కనిపించారు. దీని వేగం రోజు రోజుకూ ఉధృతరూపం దాల్చింది.

ఈదశలో ముందుగా అడవులమీదికే పెద్ద ముప్పు ముంచుకొచ్చింది. ఈ అసంఖ్యాక జన సమూహానికి వ్యవసాయం కోసం భూమి కావలసి వచ్చింది. ఇళ్ళు కట్టుకోవడానికి దూలాలు, నిట్టాళ్ళు కావలసి వచ్చాయి. వంట చేసుకోవడానికి కట్టెలు అవసరమయ్యాయి. కాగితం తయారీకి కలప కావాలి. వంట చెరుకు కావాలి. అతను విచక్షణా రహితంగా అడవులను నరకడం ప్రారంభించాడు. చెట్లు నేలకు ఒరిగాయి. అడవులు సర్వనాశనమై పోయాయి. పచ్చదనం కనుమరుగై పోయింది.

పరిణామం మనముందు కన్పిస్తూనే ఉంది. వరదలు, అనావృష్టి ప్రతి సంవత్సరం దర్శనమిస్తూనే ఉన్నాయి. వర్షాలు లేక మనం కరువు కోరల్లో చిక్కుకొని కటకటలాడి పోతున్నాం. పర్యావరణ కాలుష్యం కారణంగా మన ఊపిరితిత్తులు చెడు గాలిని పీల్చుకుంటున్నాయి - దీన్ని అలా ఉంచండి. ఇక ముందు ముందు



ఎటువంటి అనర్థాలు జరగబోతున్నాయో, ఏమో అర్థ కాకుండా ఉంది. అయితే, ఇప్పుడు మనవల్ల ఏమీకాదా? ఈ సర్వనాశనానికి అడ్డు కట్టవేయడం మనకు సాధ్యం కాదా? సమాప్తమై పోతున్న ఈ సభ్యతను సంరక్షించుకోవడం మనవల్ల సంభవం కాదా? ఏవైపు నుంచీ మనకు ఆశాకిరణమే లేదా?



ఉంది. ఇప్పుడు మనం చైతన్య వంతులం కావాలి. జాగరూకత మనలో రావాలి. ఆచితూచి అడుగు ముందుకు వేయవలసిన అగత్యం ఎంతయినా ఉన్నదని గ్రహించాలి. సర్వనాశనానికి మూలకారకులైన మనమే తిరిగి దానిని పునరుద్ధరించుకోవడానికి ప్రయత్నించాలి. మన సంప్రదాయాన్ని మనం నిలబెట్టుకోగలం. ఒకప్పుడు మనం చెట్లను పూజించాం. తిరిగి ఈనాడు కూడా అదేబాటను అనుసరించుదాం. ఈ చెట్లు, ఈ అడవులు మనకు జీవితాన్ని ప్రసాదించాయి. అందువల్ల మనం కూడా వాటి పట్ల ఆదరణను చూపాలి. కృతజ్ఞతను కనబరచాలి.

కొన్ని చెట్లను కొట్టివేయక తప్పదు. అయితే వాటిని మొదలంటా నరకవలసిన పనిలేదు. పోతే ఒక చెట్టు నేలకూలితే దాని స్థానంలో మరో ఐదు చెట్లను మనం నాటవచ్చును కూడా - పళ్ళ చెట్లు, వంటచెరకుకు ఉపయోగపడే చెట్లు, పట్టు పురుగులు పెంచడానికి పనికి వచ్చే చెట్లు.



మరోవైపున - నాలుగు వైపులనుంచి యథేచ్ఛగా, తామరతంపరగా పెరుగుతూ వస్తున్న జనాభా తాకిడిని తట్టుకోవలసిన అవసరంకూడా మనకు ఎంతయినా ఉన్నది. అంచనాలకు మించిన ఇంత జనాభా అయితే ఎలాగు? తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట, జబ్బుపడితే ఆరోగ్య పరిరక్షణ, అందరికీ ఉద్యోగాలు ఎక్కడినుంచి ఊడిపడతాయి? వెంటనే మనం మేల్కొంటేనే మనకు శ్రేయోదాయకం, మన భావితరాలకు కూడా శుభం. ఈ భూమి రబ్బరులాంటిది కాదు - మనందరి అవసరాలకు అనుగుణంగా ఎటుబడితే అటు సాగిపోవడానికి !

ఆనందమయ జీవితానికి పునాదులు వేసుకోవడమా, లేక విధ్వంసనకు తలఒగ్గడమా అనేది నిర్ణయించు కోవలసింది మనం మాత్రమే!





ఆనందమయ జీవితం కావాలని మనం ఆకాంక్షిస్తూ ఉంటే, జబ్బులు మన దరికి రాకుండా ఉండాలని అభిలషిస్తూ వుంటే - మనం చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలి. ఏదో ఒక చెట్టు నాటితే సరి. అప్పుడే మనం, మన రాబోయే తరం సుఖశాంతులతో తులతూగిపోగలం.








The 100 MW Supa plant in Karnataka.



The 1000 MW Tehri Stage I project under construction in Uttar Pradesh


The Idukki arch dam in Kerala which has a 780 MW hydro plant


The 345 MW Salal dam and powerplant in Jammu & Kashm






The 1500 MW Nathpa Jhakri scheme under construction in Himachal Pradesh


The Chamera I dam and 540 MW hydro plant in Himachal Pradesh


The 1450 MW Sardar Sarovar scheme under construction in Gujarat

Major hydro stations in India (> 100 MW)

No. on map	Powerplant name	State	No. and rating of units (MW)	Total installed capacity (MW)
In Operation				
1	Lower Jhelum	Jammu & Kashmir	3 × 35	105
2	Uri	Jammu & Kashmir	4 × 120	480
3	Salal I	Jammu & Kashmir	3 × 115	345
4	*Salal II*	Jammu & Kashmir	3 × 115	345
5	Chamera I	Himachal Pradesh	3 × 180	540
6	Baira Sul	Himachal Pradesh	3 × 60	198
7	Pong		6 × 60	360
8	Shannan	Punjab	4 × 15; 1 × 50	110
9	Bhakra (Right)	Himachal Pradesh	5 × 132	685
10	Bhakra (Left)	Himachal Pradesh	5 × 109	540
11	Dehar	Himachal Pradesh	6 × 165	990
12	Sanjay (Bhabha)	Himachal Pradesh	3 × 40	120
13	Chibro	Uttar Pradesh	4 × 60	240
14	Khodri	Uttar Pradesh	4 × 30	120
15	Ram Ganga	Uttar Pradesh	3 × 66	198
16	Chilla	Uttar Pradesh	4 × 36	144
17	*Tanakpur*	Uttar Pradesh	3 × 40	120
18	Rihad	Uttar Pradesh	6 × 50	300
19	Bansagar	Madhya Pradesh	3 × 105	315
20	Hasdeo Bhango	Madhya Pradesh	3 × 40	120
21	Ranapratap	Rajasthan	4 × 43	172
22	Gandhi Sagar	Rajasthan	5 × 23	115
23 + 24	Mahi Bajaj A + B	Rajasthan	2 × 25; 2 × 45	140
25 + 26	Kadana A + B	Gujarat	2 × 60; 1 × 60	180
27	Ukai	Gujarat	4 × 75	300
28	Pench	Maharashtra/M.P.	2 × 80	160
29	Bhira	Maharashtra	1 × 150	150
30	Koyna	Maharashtra	4 × 80; 4 × 65; 4 × 75	880
31	Nagarjunasagar	Andhra Pradesh	1 × 110; 7 × 100	810
32	Srisailam	Andhra Pradesh	7 × 110	770
33	Machkund	Andhra Pradesh	3 × 17; 3 × 21.25	114.75
34	Supa	Karnataka	2 × 50	100
35	Kalinadi	Karnataka	6 × 135	810
36	Jog	Karnataka	4 × 12; 4 × 18	120
37	Sharavathy	Karnataka	10 × 89.1	891
38	Varahi	Karnataka	2 × 115	230
39	Mettur A	Tamil Nadu	4 × 50	200
40	*Kundah II*	Tamil Nadu	5 × 35	175
41	Kundah III	Tamil Nadu	3 × 60	180
42	Kundah IV	Tamil Nadu	2 × 50	100
43	Kadamparai	Tamil Nadu	4 × 100	400
44	Periyar	Kerala	4 × 35	140
45	Idukki	Kerala	6 × 130	780
46	Sabarigiri	Kerala	6 × 50	300

No. on map	Powerplant name	State
47	Subarnrekha I + II	Bihar
48	Rengali	Orissa
49	Upper Kolab	Orissa
50	Balimela	Orissa
51	U. Sileru	Andhra Prade
52	L. Sileru	Andhra Prade
53	*Kopli*	Assam
54	Loktak	Manipur
55	Umiam (3 stages)	Meghalaya
Under Construction		
56	Dul Hasti	Jammu & Kas
57	Baglihar	Jammu & Kas
58	Chamera II	Himachal Pra
59	Ranjit Sagar (Thein)	Punjab
60	Nathpa Jhakri	Himachal Prac
61	Baspa II	Himachal Pra
62	Kakhwar Vyasi	Uttar Pradesh
63	*Tehri Stage I*	Uttar Pradesh
64	Vishnu Prayag	Uttar Pradesh
65	Dhauliganga Stage I	Uttar Pradesh
66	Sardar Sarovar	Gujarat
67	Ghatgharh	Maharashtra
68	Koyna Stage IV	Maharashtra
69	Srisailam	Andhra Prade
70	Pykara Ultimate	Tamil Nadu
71	Purulia	West Bengal
72	Koelkaro	Bihar
73	Hirakud	Orissa
74	Upper Indravali	Orissa
75	Ranganadi	Arunachal Pr
88	Maheshwar	Madhya Prad
Proposed		
76	Hibra	Himachal Pra
77	Allain Duhangan	Himachal Pra
78	Karcham Wangtoo	Himachal Pra
79	Uhl III	Himachal Pra
80	Tehri Stage II	Uttar Pradesh
81	Srinagar	Uttar Pradesh
82	Almati dam	Karnataka
83	Teesta III	Sikkim
84	Teesta IV	Sikkim
85	Teesta V	Sikkim
86	Teesta VI	Sikkim
87	Karbi Langpi	Assam